

# నొప్పికి మందు

పాలడుగు వెంకటేశ్వరరావు

"ఇదిగో నిన్నే ఇంకా ముస్తాబవలేదా మళ్లీ పొలాన్నుంచి ముసలాడొస్తాడు" అరుగుమీద నుంచునివున్న నారాయణ లోపలికి కేకేశాడు, సీతాల్నుద్దేశించి.

గూట్లో అద్దంలో ఆకరిసారి మొహం చూసుకుని సీతాలు గబ గబా బయటికి వచ్చింది.

"ఏ దొచ్చినా పట్టలేవు. మనిషికి వూపిరాడనీవు. పద పద"

బుజంమీద కండువా సరిచేసుకుని నడిచాడు నారాయణ. అతని వెనకే వుషారుగా అడుగులేసింది సీతాలు. చింత పూల రవిక నడుముకి బిగుతుగా బిగించి కట్టి పైన చెంగావి చీర చెంగు దోపుకుంది సీతాలు. కొప్పు ముడివేసి ప్రక్కన గన్నేరుపువ్వు తురిమింది. చంపలకి అద్దిన పవుడరు చిరు చెమటకి కరిగిపోతున్నది.

నారాయణ చారల చొక్కా వేసుకుని నడుంకి సిరుకాని పంచ బిగించాడు.

ఇద్దరూ చకచకా నడిచి వూరుబయటకొచ్చారు.

సాయంత్రపు సూర్యుడు ఎర్రగా మొహం చేసుకుని పడమట వాలిపోతున్నాడు.

"ఈ సంగతి ముసలాడికి తెలిస్తే నుక్కలిరగదంతాడు" భయం భయంగా అన్నాడు నారాయణ. సీతాలు కిసుక్కున నవ్వింది.

"అబ్బో అవి! ఏళ్లొచ్చాయి. ఏం లాభం! ఇంకా బాబంటే గజగజ వణుకు చిన్నపిల్లాడిలాగా."

"ఏంటే ఆ మాటలు?"

"కాకపోతే ఏంటి? అట్టా ఆడపిల్లలాగా భయపడ్తావు?"

"నా కోసం వచ్చిందంటేనా?"

"ఊహూ! ఏం చేస్తావేంటి? రాను

వయ్యగార్ని చూడు. అయినా నీకుమల్లే తండ్రంటే ఇట్లా వణికిపోతాడేంటి? నీకంటే చిన్నాడేమో కూడా.''

''ఆయన్దారి వేరులేవే! బస్తీలో చదువుకుంటున్నాడు.''

''అయితేమాత్రం! నీ అంత అన్యాయమా?''

''నీ మొహంలే'' నారాయణ విసుగ్గా అన్నాడు. సీతాలు నవ్వుకుంది.

ఊరిబయట కొచ్చారు. బస్తీపోయే రోడ్డెక్కారు.

సీతాలు కళ్లు వెతుకుతున్నాయి.

చింతమానుకింద జట్కాబండి నిలిచి వుంది. సీతాలు కళ్లు మెరిసాయ్. చింత చెట్టుకింద సిగరెట్టు పీలుస్తూ రాఘవయ్య! రాఘవయ్య తండ్రి వూళ్లో పెద్ద ఆసామీ. రాఘవయ్య బస్తీలో కాలేజీ చదువు చదువుతున్నాడు. సెలవలకని ఇంటికొచ్చాడు. సెలవలన్నాళ్లా పొలం పన్లంటూ తండ్రికి తోడుగా తిరిగాడు. ఊడ్పుల హడావుడి అయిపోయింది.

ఆ సమయంలోనే రాఘవయ్య కళ్లు సీతాలుని గమనించాయి. నిగనిగలాడుతున్న యవ్వనం అతన్ని కవ్వించింది. తొడల దాకా ఎగగట్టి పిటపిటలాడే రవికతో ఒంగుని నాట్లు వేస్తున్న సీతాలునే దొంగ చూపు చూసేవాడు.

ఆ చూపులు సీతాలు గమనించక పోలేదు.

రాఘవయ్య చూపులు సీతాలుకి కొత్త రకం ఆనందాన్ని కలిగించాయ్. మట్టి గొట్టుకున్న ఒంటిలో కావిడి భుజాన వేసుకుని నారు మోస్తున్న నారాయణని, సిల్కుచొక్కా, పైజమాలతో, నల్లటి క్రాపుతో, సిగరెట్టు పీలుస్తూ గట్టుమీద నుంచున్న రాఘవయ్యని పోల్చుకుని రోజూ బేరీజు వేసుకునేది సీతాలు.

నారాయణ మొద్దు మనిషి. ఎద్దులాగా రోజంతా పొలంలో చాకిరీ చేసి వచ్చి వేణ్ణీళ్లు పోసుకుని ఇంత తిని గురకపెట్టి నిద్రపోయేవాడు. ఏ తెల్లవారుజామునో కలత నిద్రలో ఆవురం తీర్చుకునేవాడు.

రాఘవయ్యని చూశాక సీతాలుకి నారాయణలోని లోపాలు కొట్టవచ్చినట్టు కన్పడటం మొదలుపెట్టాయి. నారాయణ ఒట్టి మొరటు మనిషి. ఇప్పటికీ తండ్రి చెప్పిందే వేదం. ముసలాడిముందు ఎవరూ నిలబడి మాట్లాడటానికి లేదు. ఇట్లా ఒదిగొదిగి బ్రతకటం సీతాలుకి సుతరామూ ఇష్టం కాకపోయింది. చెట్టంత మనిషి నారాయణ. అంత మనిషి ముసలాయనముందు ఒదిగొదిగి సంచరించటం సీతాలుకి అసహ్యం కలిగించింది.

రాఘవయ్య ఇప్పుడిప్పుడే యవ్వనంలో అడుగు పెడ్తున్నాడు. నూనూగు మీసాలు వస్తున్నాయి. యవ్వనం తొంగరించి చిలిపి వూహలు రేగుతున్నాయ్. బస్తీలో చూసిన సినిమాలు ఉద్రేకంతో కూడిన ఆలోచనలకి ప్రోది చేస్తున్నయి. అందుకే సీతాలుని చూడటంతోనే అయస్కాంతంలా ఆకర్షింపబడ్డాడు రాఘవయ్య. పొలంలో వున్నప్పుడు చాటుమాటుగా ఛలోక్తులు విసిరి కవ్విస్తూ చూసేవాడు సీతాల్ని. తన చేష్టలకి సీతాలు అయిష్టత్తా, అసహనమూ వ్యక్తం చెయ్యక పోవటంతో రాఘవయ్య ఆశలు మరింత బలపడినాయి.

ఒకరోజు చాటుగా తనకోసం బస్తీ నుంచి తెప్పుకున్న పౌడరూ, స్నో సీసా, వాసన నూనే సీతాలుకి అందించాడు రాఘవయ్య. వాటిని ఆప్యాయంగా అందుకుని ఎవరూ చూడకుండా రొంటిని దోపుకుంది సీతాలు.

మరునాడు తుమ్మలదిబ్బలో ఒంటరిగా పట్టుకున్నాడు సీతాలుని.

''ఇదుగో మాట''

''ఏంది?'' గాభరా అణుచుకోవటానికి ప్రయత్నించింది సీతాలు.

''దగ్గరికిరా''

''ఏందో చెప్పరాదా?''

''మాటుందంటుంటే''

''ఒమ్మో! ఎవరన్నా చూస్తే ఏమన్నా వుందా? కొంపలు మునుగుతయ్యి.''

''ఇంక అంతేనా మరి!''

''ఏం చెయ్యటం?'' సీతాలు గుండెలు ఉదిరిపోతుండగా గబగబా వెళ్లిపోయింది. వెరకనించి సీతాలుని మింగేలా చూస్తూ పెదాలు కొరుక్కున్నాడు రాఘవయ్య.

''ఇట్లా లాభం లేదు. ఏదో దారి వెతకాలి'' గొణుక్కున్నాడు, అసహనంగా. ఒంటరితనం కావాలి. ఒంటరిగా సీతాలుని కలుసుకోవాలి. దానికీ ఇష్టమే. అయితే భయపడుతూంది. ఎవరన్నాచూస్తే కొంపలు మునుగుతాయి. పుకార్లు లేస్తాయి. ముదనష్టపు వూరు.

రాఘవయ్య రాత్రింబవళ్లు నిద్ర చెడగొట్టుకుని ఆలోచించాడు. తన తండ్రికి తెలిస్తే నుండిపడతాడు. సీతాలు అల్లరి పాలవుతుంది. వ్యవహారం గుట్టుగా జరిగితే అందరికీ మంచిది. అట్లా జేద్దామంటే కుదిరిచచ్చేట్టులేదు. కానిచూస్తూ చూస్తూ సీతాలుని ఒదులుకోటం ఎట్లా? ఆ అందం, నున్నటి బుగ్గలు, బిగుతయిన రవిక, ఆలోచనల్ని నదిలి పెట్టకుండా నిద్ర పట్టకుండా చేస్తున్నయి.

సీతాలుకి కూడా ఆ అనుభవం కొత్తగా తోచింది. నరాలు ఉద్రేకంతో బిగిసి పోయేయి. ఆ చూపులు దీనంగా ఉన్నాయి. సన్నగా, నాజూగ్గా, ఎర్రగా, అందంగా వున్న రాఘవయ్యే తన కళ్లముందు నిల్చివున్నాడు. మనస్సుకి జబ్బుచేసినట్లయింది.

ఆరోజు తుమ్మలదిబ్బలో—హటాత్తుగా ఎదుట నిల్చిన రాఘవయ్యా, తనకోసం తపించిపోతున్న అతని చూపుల్యా, మాట్లాడాలన్న తాపత్రయం— ఈనాటికి వింతగా గిగుర్పాటు కలిగిస్తోంది, మరుపుకిరాకుండా.

చాటుగా కలుసుకున్నప్పుడు స్నేహితురాళ్లు పరాయి మగవాళ్లతో తమకు కలిగిన అనుభవాల్ని గురించి చెప్పేవారు. అప్పుడు వాళ్ల కళ్లు వింతగా, ఆనందంతో మెరిసి పోయేయి. అవన్నీ నెమరుకు తెచ్చుకుంటుంటే అదోక రకంగా అన్పిస్తుంది, సీతాలుకి.

రాఘవయ్య నాజూకు మనిషి. బస్తీలో చదువుతున్నాడు. ఎప్పుడూ తెల్లటి బట్టలు వేస్తాడు. ఆ బట్టలకి సెంటు పూస్తాడు. అందంగా మాట్లాడతాడు. కూలికివచ్చే వయసుకత్తెల కళ్లు రాఘవయ్యమీద పొరాడటం తను గమనించింది. వాళ్ల కళ్లలోని ఆత్రుత, చేష్టలలోని హావభావాలు సహజంగానే పైకి అన్పించినా అందులో దొంగతనం లేకపోలేదు. మాటిమాటికి పమిటలు సర్దుకోటాలు, చిలిపి చూపులు, కొంటెమాటలు, పమిటలు జారిపోతున్నా గమనించనట్లు పనిలో నిమగ్నమయినట్లు నటనలూ, తాను గ్రహించకపోలేదు. అయినా రాఘవయ్య చూపు తనమీదే. తనకి తెల్సు.

అదే తన గర్వం.

నిన్నటిరోజు పన్నుంచి తిరిగి వచ్చాక నీళ్లకోసం బావికి వెళ్లింది సీతాలు.

కుండ నింపుకుని బుజంమీద పెట్టుకో బోతుండగా సంజచీకట్లలో ఎదుట నిలిచిన ఆకారాన్ని గుర్తించింది. రాఘవయ్య!

చుట్టు ప్రక్కల ఎవరూలేరు. అదీ అదృష్టమే.

"నిన్నే. నేను రాఘవయ్యని. కాసేపు మాట్లాడాలి. రా." అన్నాడు.

సీతాలు గబగబా రాఘవయ్యవెంట నిద్ర గన్నేరు చెట్టు చాటుకి నడిచింది. టయము లేకున్నా గమనించి గబగబా అన్నాడు రాఘవయ్య.

"సెలవులు అయిపోయాయి. రేపే నేను బస్తీకి వెళ్లిపోతున్నాను"

సీతాలు గుబ గుబలాడె గుండెలు నీరు కారిపోయాయి.

"నా ఆశ నిరాశ చేశావు. నేనెక్కడికి వెళ్లిపోయినా నా మనసు ఇక్కడే ఉంటుంది"

"మరేంచెయ్యను? ఇంటికాడ ముసలాడు వెయ్యి కళ్ళతో......"

"ఒక పన్చెయ్యి. బస్తీలో నాకు రూముంది. పెద్దది. ఒక్కడ్నే వుంటు న్నాను. నువ్వు అక్కడికి వస్తే మనకి అడ్డు వుండదు"

"ఎట్లా వచ్చేది?"

"పన్లన్నీ అయిపోయాయి. ఇప్పుడు ఖాళీయేగదా! నారాయణని తీసుకుని సినిమాకని వచ్చెయ్యి. మళ్లీ రాత్రే వచ్చెయ్యొచ్చు."

"సరే"

"రేపే నే వెళ్లటం. సాయంత్రం వూరి బయట జట్కా వుంటుంది. డబ్బుగురించి వెనుదీయబాకు. నా దగ్గరుంది సరేనా?"

"అట్లాగే."

"మరెళ్లిరానా, మర్చిపోబాకు"

దూరాన ఎవరో నవ్వుతున్న అలికిడయింది. గబ గబా నూతిదగ్గరకొచ్చి బిందె బుజాన్న పెట్టుకుని నడిచింది సీతాలు.

మర్నాడంతా పోరింది సీతాలు.

చెప్పగా చెప్పగా తుదకే విసుగేసి సరే నన్నాడు నారాయణ.

నారాయణ సాధకుడు. దేనికీ గట్టిగా నిలబడలేడు. సమయానికి ముసలాడు పొలం వెళ్లి వున్నాడు. అడ్డంకి లేకుండా పోయింది.

# వ్యాధికి మందు

గబగబా ముస్తాబు చేసుకుని గూడు విడిచిన పక్షుల్లా బయటపడ్డారు ఇద్దరూ. సీతాలు మనస్సు పురివిప్పిన నెమలిలా ఆడుతూంది. భార్య సంతోషం నారాయణకీ ఆనందం కలిగించుతోంది. "పిచ్చి మొహం. సినిమా చూడాలని ఎంత ఆరాటమో! సరేననగానే ఎంత సంతోషం! సమయానికి ముసల్నాయనాలు లేకపోవటం మేలయింది. వుంటే కుదరనిచ్చి చచ్చేవాడుకాదు' అనుకుంటూ సీతాలు ప్రక్కన కండువా సరి చేసుకుంటూ గర్వంగా నడిచాడు నారాయణ.

"రాత్రి తిరిగొచ్చాక ముసలాడు అరుస్తాడు. అరిస్తే అరవనీ. అరిచి అరిచి నోరు నెప్పెట్టి తానే వూరుకుంటాడు. ఎర్వాగా భార్యతో సినిమాకి వెళ్ళటంతప్పా?' సర్ది చెప్పుకుని మనసులోని ఆరాటాన్ని అణుచుకున్నాడు నారాయణ.

వింతమానుకింద రాఘవయ్య వాళ్లని చూసి సంతోషం అణుచుకుంటూ పలకరించాడు, ఏం తెలీనట్టు.

"ఏరోయ్! నారాయణా! ఎక్కడికి మొగుడూ పెళ్ళాలు బయలుదేరారు?"

సీతాలు సిగ్గు నటించింది, దొంగ చూపులు చూసి. జారిపోయిన పైట తిరిగా తీసి మళ్లీ కప్పుకుంది.

నారాయణా సిగ్గుపడిపోయేడు. "సినిమా కని" అన్నాడు.

"వెరిగుడ్! నేనూ బస్తీకే వెళ్తున్నా. సెలవులయిపోయేయి. జట్కాసాయిబు ఇంటి కొస్తానని వెళ్లేడు. సరేనంటే మీరూ ఈ జట్కాలోనే రావచ్చు."

నారాయణ తల పైకీ కిందికీ వూపేడు.

జట్కాసాయిబు వచ్చేడు.

"వీళ్ళు కూడా వస్తారంటరా. తీసికెళ్తాం" అని జట్కా ఎక్కేడు రాఘవయ్య. తర్వాత సీతాలు ఎక్కి కూర్చుంది. చివర్న వేలాడే బల్లమీద కాళ్ళు పెట్టుకుని నారాయణ కూర్చున్నాడు.

గుర్రం పరుగుతీసింది.

జట్కా కుదుపులకి కాళ్ళు తగులు తున్నాయి. మిట్ట పల్లాలు వచ్చినప్పుడు శరీరాలు ఒరుసుకుంటున్నాయి. కొత్త స్పర్శలు వింత అనుభూతులు కలిగించి అదోక రకంగా వుంది సీతాలుకి. రాఘవయ్య కళ్లు ఆనందం నింపుకున్నాయి.

నారాయణ ఏవేవో చెప్తున్నాడు.

పొలాల గురించి, వర్షాలు లేకపోవటం, నీటి తగాదాలు, ముసలాడి మొండితనం, ధరవరలు—అన్నీ సినిమా ఉషారులో గలగల బయట పడుతున్నాయి.

రాఘవయ్య ఉషారుగా సిగరెట్టు వెలిగించాడు.

రాబోయే అనుభవాన్ని తల్చుకుని ఆనందంగా వింటూ సీతాలు కళ్లలోకి చూస్తున్నాడు. సీతాలు ఆ చూపులకి సిగ్గుపడి తలవంచుకుంటుంది. రాఘవయ్య సిల్కు చొక్కాలో పదిరూపాయల నోట్లు బయటికి తొంగిచూస్తున్నాయి.

ఆరు మైళ్లదూరం పరుగెత్తి పావుగంటలో జట్కా బస్తీలో కొచ్చింది. జట్కా దిగేక, డబ్బులు తీసుకుని జట్కా వాడు వెళ్లిపోయేడు.

"రండి. నా గది చూసి వెళ్తురుగాని. ఇంకా సినిమాకి టైముందిగ"

రాఘవయ్యవెంటే నడిచేరు ఇద్దరూ.

రూము విశాలంగా వుంది. గోడల్నీ సినిమా తారల కేలెండర్లు. పెద్ద అద్దం టేబులు మీద వుంది. అద్దంముందు రక రకాల టాయిలెట్ సామాను. నల్లటి స్ప్రింగు మంచంమీద ఎత్తుగా పరుపూ, పైన తెల్లటి దుప్పటీ అన్నీ మార్చి మార్చి చూసింది సీతాలు. ప్రక్కన కుర్రాడిని కేకేసి హోటల్నుంచి కాఫీ టిఫిన్లు తెప్పించేడు రాఘవయ్య. నారాయణ మురిసిపోయేడు. నిజంగా రాఘవయ్య ఎంతో అదృష్టవంతుడు. చక్కగా చదువూ, సౌకర్యాలూ. రాఘవయ్య మంచివాడు కూడాను. ఎంత మర్యాద!

గదికి తాళంవేసి ముగ్గురూ బయలు దేరారు సినిమాకని.

సినిమా హాలు దగ్గర జనం తొక్కిడిగా వుంది. కొత్త సినిమా వచ్చిందట. రాఘవయ్యే వెళ్లి టికట్లు తెచ్చాడు.

"నారాయణా! టికట్లు అయిపోయేయుట. రెండే దొరికేయి. సెకండ్ షోకి మరి ఇప్పుడు ఎట్లా?"

నారాయణ దిక్కుమొహం వేసేడు.

"పోనీ. ఈసారికి సీతాలు సినిమా చూస్తుంది. నువ్వు మళ్లీ వచ్చినప్పుడు

చూసి వెళ్ళచ్చు. వాళ్ళో ఏమయినా వస్తు న్నాయా? నీకు.''

నారాయణ తల అడ్డంగా వూపాడు.

రాఘవయ్య ఇబ్బందిగా మొహంపెట్టాడు.

''సరేవుండు. 'బ్లాక్'లో దొరుకు తయ్యేమో చూస్తాను'' రాఘవయ్య అవత లకి వెళ్ళేడు.

సీతాలు కోపంగా చూసింది ''నువ్వు సినిమా చూడకపోతే కొంప మునుగుద్దా? చిన్న పిల్లాడిలాగ ఏంటది? చూడు నీ కోసం ఆయనకి ఎంత ఇబ్బందో!''

రాఘవయ్యవచ్చాడు. ''టికట్లు బ్లాకులో దొరికిందిలే. అయితే మరో క్లాసు. అయినా నాలుగు రూపాయలు పుచ్చుకున్నాడు. ఇదుగో ఈ టికెట్టుచ్చుకు వెళ్ళి కూర్చో. ఆ క్లాసు ఒత్తిడిగా వుంటుంది ఆడవాళ్ళకి ఇబ్బంది. సినిమా అయ్యాక కలుసుకుందాం సీతాలుకి జాగ్రత్తగా నేను సినిమా చూపిస్తాలే'' అన్నాడు

నారాయణ ఇబ్బందిగా మొహంపెట్టాడు

తను ఇప్పటికే రాఘవయ్యని ఎంతో ఇబ్బంది పెట్టాడు. పైగా సినిమా డబ్బులు కూడా ఆయనకే తగిలినయ్యాయి! ఇంకా మాట్లాడితే బాగుండదని టికట్టు తీసుకుని హాలులోకి వెళ్ళిపోయాడు నారాయణ.

సీతాలుని తీసుకుని మెట్లెక్కి పైకి వెళ్ళాడు రాఘవయ్య ఉషారుగా.

జనం కిటకిటలాడిపోతున్నారు. మొత్తంగా రెండు సీట్లు దొరికాయి.

సినిమా మొదలయింది.

# వ్యాధికి మందు

చేతులు పట్టుకుని కాసేపు బుజాల మీద చెయ్యివేసి కాసేపు సినిమా చూపిం చాడు రాఘవయ్య. సినిమా బోరు అన్పిం చింది. ఆలోచనలు వేరే త్రోవన పరుగులు తీస్తున్నాయి.

అరగంట గడిచింది.

సీతాలు చెయ్యిగిల్లి కళ్ళలోకిచూశాడు రాఘవయ్య.

ఆ చూపులు అర్ధమయి నవ్వింది సీతాలు.

ఇద్దరూ లేచి హాలు బయటకొచ్చారు.

రాఘవయ్య రిక్షా మాట్లాడేడు.

ప్రక్క ప్రక్కన కూర్చున్నారు.

''ఏమోనా? ప్రేమకి ఎన్ని ఆటంకాలో?'' రఘవయ్య అన్నాడు.

''అయినా వెలివి చేటలు చూపించా వుగా''

''సినుందు అప్పే దిగదుడుపేలే. ఇక్క డయితే చూశావా! ఎవడి గొడవ వాడిది ఒకడి సంగతి మరోడికి పట్టదు. అందుకే హాయిగా వుంటుంది. ఆ పల్లెటూళ్ళో అయితే మనం ఇంత దగ్గరగా కూర్చుని తిరగగలమా?''

సీతాలు నవ్వింది.

''ఏంటా నవ్వు?''

''ఏం లేదు''

''చెప్పాలి''

''నువ్వో ప్రేమ అంటూంటేు. నిజంగానే అంటున్నావా ఆ మాట!''

''నిజం''

''అయితే ఈ పళాన నన్ను తీసుకుని ఎక్కడికో పోరాదూ!''

''అమ్మో!''

''ఏందట?''

''ఈ చదువు సంధ్యలు ఎట్టా ఒదిలి పెట్టను?''

''నాకోసం?''

రాఘవయ్య నిరుత్తరుడయ్యేడు.

సీతాలు పక పక నవ్వింది.

''నన్ను ఆటలు పట్టిస్తున్నావుగదూ!''

''కాదు. నిజమే''

''నిజంగా?''

''ఆఁ'' కొంటెగా నవ్వింది సీతాలు.

''రూముకి పోనీ. చెపుతాను''

''ఆలోచించాలా?''

''కాదులే. నువ్వుమాత్రం నారాయణని ఒదిలి వచ్చేస్తావా? నారాయణ మంచి వాడు. అమాయకుడు. పాపం!''

''ఎంత జాలి''

''ఏకే నామీద జాలిలేదు సీతాలూ! ఎందుకిట్లా మాట్లాడతావు?''

''ఇది లేకపోతే ఇట్టా ఎందుకొస్తాను?''

''అబ్బ నీతో మాట్లాట్టం కష్టం. నీ బుర్రలో ఇన్ని ఆలోచనలున్నాయనుకోలేదు''

''పోన్లే. ఇంకేమయినా సంగతులు చెప్ప రాదా?''

''ఏం చెప్పను? నా ఆలోచనలన్నీ నీ గురించే. నిజంగా ఇంత అందం నువ్వు ఎక్కడినించి తెచ్చుకున్నావు? నువ్వెంత మంచిదానివి! నామీద ఎంత దయ!'' బుజం చుట్టూ చేతులేసి అన్నాడు రాఘ వయ్య.

సీతాలు నవ్వింది.

''అబ్బ! ఏంటా నవ్వు?''

''రేపు పెళ్ళయితే ఇవన్నీ మర్చిపోతావు. ఇప్పుడు నీకు నేను కావాలి గనక అట్టా అంటు న్నావు''

''ఊహూ. ఎప్పటికీ మర్చిపోను. నిజంగా''

రిక్షా ఆగింది. దిగేక డబ్బు లిచ్చేడు రాఘవయ్య. రిక్షా వెళ్ళిపోయింది.

రూము తాళం తీశాడు రాఘవయ్య.

సీతాలు ఆలోచిస్తూ నిలబడింది. బుర్ర ఉండుండి ఎదురు తిరిగి ఆలోచిస్తూంది.

''రా. మళ్ళీ టయిములేదు. తొమ్మిది న్నరకి ఆట వదిలేస్తారు'' రాఘవయ్య లోప లికి నడిచాడు. సీతాలు గుమ్మాని కాను



కుని నిలబడింది.

"మొహం కడుక్కుంటావా? స్నానమా"

"ఊహూ"

"ఏంటి అట్లా వున్నావు!"

"నాకేదో భయంగా వుంది. సినిమా హాలుకి వెళ్ళిపోదాము, తిరిగి"

"నీకేమన్నా పిచ్చి పట్టిందేమిటి? ఇంత కష్టపడి ఫలితం చేతికొచ్చినాక ఇప్పుడు అట్లా మాట్లాడతావేమిటి? నవ్వులాటకా?"

"కాదు నిజంగా. నాకేదో భయమేస్తా వుంది. ఉక్కగా వుంది. ఇరుకనిపిస్తా వుంది. వూపిరాడ్డంలేదు. కాళ్ళు వణుకుతున్నాయి"

"ఫాను పెట్టనా?"

"ఊహూ"

"పిచ్చిదానా! భయమెందుకు? నేనేగా"

"వద్దు. సినిమా హాలు కెళ్ళిపోదాం"

"అదేంటి?"

"అంతే."

"నీకు బుద్ధిలేదు. పిచ్చి ఎక్కిందా?" రాఘవయ్య కోపంగా చూశాడు.

"అట్లాగే వుంది. 'ఆయన' బయటకొస్తే బాగుండదు. నిజంగానే పిచ్చిగా వుంది"

"వస్తే ఏముంది? ఆ టయిముకి వెళ్ళిపోదాంగా"

"అయినాసరే. వెనక్కి ఎళ్ళిపోదాం" సీతాలు బిగుసుకుంది. అయోమయంగా చూశాడు రాఘవయ్య.

గుమ్మంముందు అడుగులు చప్పుడయింది.

తలుపుతోసి నారాయణ లోపలికి వచ్చాడు.

"నువ్వా! ఏంటి అప్పుడే వచ్చేశావు?" రాఘవయ్య సంభ్రమంగా అడిగేడు!

"తలనొప్పిగా వుంటేనూ"

"సరిసరి, నీకూ నాకుమల్లేనే తలనొప్పి వచ్చిందా?" రాఘవయ్య నీరుగారిపోయాడు.

"ఏం సినిమాలో ఏంటో? ఎంత ఉక్క! ఎంత జనం. గాలి ఆడక నీకూ తలనొప్పి వచ్చివుంటుంది" నవ్వి రాఘవయ్యే అందుకున్నాడు ఏదో మాట్లాడాలని.

"అవును" నారాయణ కళ్ళు తీక్ష్ణంగా చూసేయి.

"మందేసుకుంటావా?"

"ఒద్దు. వెధవ సినిమాకి రావటం బుద్ధి తక్కువయింది"

మాటలు కరువయ్యేయి. నిముషాలు యుగాలయ్యేయి.

"మరి మేం వెళ్తాం" తలుపు తీసుకుని వెనక్కి చూడకుండా బయటికి వచ్చాడు నారాయణ. వెనకే సీతాలు.

పిచ్చిగా చూస్తూ గుమ్మంలోనే వుండిపోయేడు రాఘవయ్య.

"రాఘవయ్యా! జాగ్రత్తగా చదువుకో. ఈ బస్తీలో ఎన్నో ఆకర్షణలు. వాటిల్లోపడి ఆరోగ్యం చెడగొట్టుకోమాకు. చదువే జాగ్రత్త. పైకి రావల్సిన కుర్రాడివి. మేం వెళ్ళి వస్తాం"

నారాయణ నడిచాడు, విసురుగా.

నాలుగు మైళ్ళూ నడకే అయింది.

గబగబా నడుస్తున్న నారాయణని అందుకోలేక ఆయాసంతో రొప్పింది సీతాలు. చమటకి రవిక తడిసిపోయింది.




# సాముద్రికమంటే?



బుడుగువేంకటరమణయ్య * ధర్మపథం *

హస్తరేఖాశాస్త్రానికి సాముద్రికశాస్త్రమనే పేరు ప్రసిద్ధంగా ఉన్నది దీనికి కారణమేమిటో చాలామందికి తెలియదు.

మహామేధావీ, విద్యాంసుడూ అయిన కుమారస్వామి హస్తరేఖలను గురించి జ్యోతిశ్శాస్త్రాన్ని వ్రాయడానికి ప్రారంభించాడు. పురుషలక్షణాలు పూర్తయాయి. శిక స్త్రీలక్షణాలను వ్రాయ ప్రయత్నించాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క అక్షరమయినా సాగలేదు. తన రచనకు ఆటంకం కలగడానికి వినాయకుడే కారణమని, ఒకమూలను కూర్చున్న గణపతికి మొట్టికాయలు ప్రసాదింపసాగేడు. గణపతి వాటిని స్వీకరిస్తూ అలాగే కూర్చున్నాడు. దీనిని గమనించిన పరమేశ్వరుడు 'వాడిని అలా ఎందుకు మొట్టుతున్నావు' అని గద్దించి అడగగా కుమారస్వామి కారణం తెలియజేశాడు.

'సరేలే! నువ్వు పురుషలక్షణాలను పూర్తిగా రాశావు గదా! నా చెయ్యి చూసి ఒందు ఏమి జరిగేదీ చెప్పు' అన్నాడు పరమేశ్వరుడు.

"మీ చేతిలో కపాలరేఖ ఉన్నది. అంచేత మీ చేతికి కపాలం రాగలదు. మీకు కపాలి అనే అన్వర్థ నామధేయముకూడా వస్తుంది' అని షణ్ముఖుడు ఆయన చెయ్యి చూసి చెప్పాడు.

శివునికి అంతో కోపం వచ్చింది. ఆ కోపంతో ఆయన కుమారుడి చేతిలో ఉన్న ఆ పుస్తకాన్ని లాగుకొని సముద్రంలో పడేటట్టు విసిరివేశాడు.

కొంతకాలం జరిగిపోయింది ఏ కారణం చేతో శివునికి బ్రహ్మదేవుని మీద అపారమైన ఆగ్రహం కలిగింది. ఆ ఆగ్రహావేశంలో అతడు బ్రహ్మ శిరస్సులలో ఒకదాన్ని ఛేదించడం జరిగింది.

అందువల్ల కపాలం శివుని చేతికి రావడం, కపాలి అనే పేరు రావడం కూడా జరిగింది.

ఈ సంఘటనలవల శివునికి కుమారుని హస్తరేఖాశాస్త్రం విషయంలో ఎంతో నమ్మిక కలిగింది. అట్టి గ్రంథం వ్యాప్తి పొందాలనే అభిప్రాయంతో అతడు సముద్రుణ్ణి ఆదేశించాడు— తాను సముద్రంలో పడవేసిన హస్తరేఖా శాస్త్రాన్ని యివ్వడమే కాకుండా స్త్రీ లక్షణాలు కూడా చెప్పి దాన్ని పూర్తి చెయ్యాలని దానికి అతడు 'సరే; నేను మీ ఆజ్ఞ నెరవేరుస్తాను; కాని ఆ గ్రంథం నా పేరనే ప్రసిద్ధికెక్కాలి. దీనికి మీరు సమ్మతించినట్లయితే పూర్తి చేస్తాను' అన్నాడు.

పరమేశ్వరుడు సముద్రుని కోరికను మన్నించాడు.

సముద్రుడు గ్రంథాన్ని పూర్తిచేసి, పరమేశ్వరునికి అర్పించినాడు

సముద్రుడివల్ల సంకలితమైన శాస్త్రమవటవల్లనే హస్తరేఖాశాస్త్రానికి సాముద్రిక శాస్త్రమనే పేరు వచ్చింది. ●

## వ్యాధికిమందు

విసురుకి గుండె లెగిరిపడినాయి.

ఏమాట పలుకూ లేకుండా నడిచాడు నారాయణ. అతని వెనకే మాట పలుకు లేకుండా చమటలో తడిసిపోతూ పరుగెత్తినట్టు నడిచింది సీతాలు. మెల్లిగా నడవమని చెప్పటానికి నోరు పెగలలేదు.

ఇంటిముందు వాకిట్లో నులకమంచం మీద కూర్చుని చుట కాల్చుకుంటున్న ముసలాడు వాళ్లని గుర్తించి అగ్నిపర్వతం అయేడు.

"ఏరా! గాడిదా! ఇల్లు కుక్కలకి వదిలేసి వెళ్ళిపోయేవు? ఎక్కడికి వచ్చి ఇట్లు? నీకు బుద్ధి వుందా?" —

నారాయణ విరాకు పడ్డాడు.

"ఇదుగో చెప్తున్నా. పిచ్చివేషాలు వేశావంటే సర్వనాశనం మవుతావు. నీ బతుకు బండలవుతుంది. ఈపాటికి కూడుదిని గురక తీసి నిద్ర పోవాల్సిన వాడివి నీకిదేం బుద్ధిరా. కొంపని ఆవజాన వదిలి ఏం తిరుగుళ్ళురా. సిగ్గు, మాటాడవేంటి? నువ్వు మనిషివేనా?"

పొయ్యి ముట్టించి, అన్నం కుండ ఎక్కించి కళ్ళెలు సరి చేసు పు సీతాలు వీపు "ఫెడీ, ఫెడీ" మంది. విటపట్నాడూ. నారాయణ లోపలికి పోయాడు. కసిగా పళ్ళు కొరుక్కుంది సీతాలు. "అవాల్సిందే. లవాల్సిందే" అనుకుంది.

నంపలమీదుగా జారిన కన్నీటు తుడుచుకోకుండానే పొయ్యిమంటలో మరుగుతూన్న ఎసరుని కలిపింది సీతాలు.

దూరాన నక్క అరుపోంది.

ముసలాడు గొంతెత్తి కురుక్షేత్రంలో పద్యం ఎత్తుకుని తారస్థాయిలోకి వెళ్ళిపోయాడు.

కొద్దిగా కదిలిన సీతాలు వీపు కలుక్కుమంది. నారాయణ చేతి గురుతులు మంటపెట్టున్నాయి. అప్రయత్నంగానే చేతో పొట్ట మీద రాసుకుంది సీతాలు.

ఎప్పుడో చిన్నప్పుడు చంటిబిడ్డ నొప్పి వచ్చినప్పుడు కడుపుమీద వేసిన వాతల గురుతులు నున్నగా తగిలాయి. ముక్కు ఎగ చీదుతూ ఎసరువంచి అన్నంకుండ పట్టుకుని ఇంట్లో కెళ్ళింది సీతాలు. ●